క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి



కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల : ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్ననెమిల గ్రామంలో జరుగుతున్న శ్రీ కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. గుడికి ప్రహరీ నిర్మాణ పనులు చేయిస్తానని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్ల యాదవ్, పశుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త లైన్‌ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్‌కు, చిల్పకుంట్ల, వెంకెపల్లి గ్రామాల్లో పూర్తిస్థాయిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు ట్రాన్స్‌కో సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

వంగవీటి మోహన రంగకు నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : వంగవీటి మోహన రంగ 36వ వర్ధంతిని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పసునూరి శ్రీనివాస్, ఆలేటి శంకర్, సారంగుల నర్సయ్య, నాగు వెంకన్న, కొమ్ము రాములు, రాజేశ్వర్, శ్రీరాములు, భాస్కర్, ఉపేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

హామీ నిలబెట్టుకోవాలి

నడిగూడెం : ఎత్తిపోతల పథకంలో పనిచేసిన సిబ్బందికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ సమన్వయకర్త అనంతుల ఆంజనేయులు కోరారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడారు. ఎత్తిపోతల పథకాలలో గతంలో పనిచేసిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భోనగిరి ఉపేందర్, దాసరి శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, షేక్.మౌలానా, ఎస్కె.గౌస్, బడే సాహెబ్, బడుగుల వెంకటేష్, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, కలకొండ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న ఎంపీఓ గోపి

అర్వపల్లి : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. ఆదివారంతోపాటు ఇతర సెలవు దినాల్లో కూడా ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నారు. గురువారం సర్వేను అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం తదితర గ్రామాల్లో మండల పంచాయతీ అధికారి గోపి పరిశీలించారు. సర్వే పూర్తికావస్తున్నందున దరఖాస్తుదారులు ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి వివరాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు నవీన్‌రెడ్డి, దస్తగిరి, నాగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇరుముడి మహోత్సవం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు గురువారం ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వాములు ఆలయంలో పూజలు జరిపి ఇరుముడులు ధరించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఇరుముడి మహోత్సవంలో పాల్గొని స్వాములను శబరికి సాగనంపారు.



ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ వీరప్రసాద్‌యాదవ్

ముమ్మరంగా వనమహోత్సవ పనులు

- జాజిరెడ్డిగూడెం మండలంలో 1,79,850 మొక్కల లక్ష్యం
- కవర్లలో మట్టి నింపే పనులు పూర్తి



అడివెంలలో నర్సరీని పరిశీలిస్తున్న ఏపీఓ ఉపేందర్

అర్వపల్లి : వనమహోత్సవ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సీజన్‌కు సంబంధించి జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 17 వననర్సరీలలో మొక్కలను పెంచుతున్నారు. గ్రామ జనాభాను బట్టి ఒక్కో నర్సరీలో 10 నుంచి 12 వేల మొక్కలను నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 17 నర్సరీలలో మొత్తం 1,79,850 మొక్కలు పెంచాలని నిర్ణయించారు. ఇప్పటికే మొక్కల పెంపకానికి సంబంధించి అన్ని నర్సరీలలో కవర్ల నందు మట్టి నింపే పనులు పూర్తయ్యాయి.

విత్తనాల కోసం ఆర్డర్..

వనమహోత్సవంలో పలు రకాల మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మారేడు, కానుగ, మునగ, రావి, కుంకుడు, ఉసిరి, సీతాఫలం, ఈత, కదంబం, బహోనియ, జామ తదితర రకాల మొక్కలను పెంచడానికై విత్తనాల కోసం ఉపాధిహామీ పథకం అధికారులు ఆర్డర్ పెట్టారు. మరో వారం రోజుల్లో విత్తనాలు వచ్చే అవకాశం ఉంది. ఈ విత్తనాలు రాగానే మట్టినింపిన కవర్లలో కూలీలతో నాటించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసి ఉంచారు. ఈ విడతలో వన మహోత్సవానికి సుమారు రూ.2 కోట్ల వరకు ఖర్చు చేయనున్నారు. వచ్చే జూన్‌లో వర్షాలు పడగానే గ్రామాల వారీగా మొక్కల పంపిణీ జరుగనుంది.

17 నర్సరీలలో పనులు



మండల వ్యాప్తంగా మొత్తం 17 నర్సరీలలో 1,79,850 మొక్కలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే కవర్లలో మట్టి నింపి సిద్ధంగా ఉంచాం. విత్తనాల కోసం ఆర్డర్ ఇచ్చాం. విత్తనాలు రాగానే నాటే పనులు ప్రారంభిస్తాం.

– సీహెచ్.ఉపేందర్ ఏపీఓ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞానయాత్ర



హైదరాబాద్‌లో బుద్ధ విగ్రహం వద్ద విద్యార్థులు

తిరుమలగిరి : విజ్ఞాన యాత్రలో భాగంగా తొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. రాజధానిలో ని సెక్రటేరియెట్, చార్మినార్, సాలార్జంగ్ మ్యూజి యం, జూపార్క్, బుద్ధ వనంలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆ ప్రదేశాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మురళీ మాట్లాడారు. విజ్ఞాన యాత్రల వల్ల విద్యార్థులకు మన సంస్కృతి, భౌగోళిక ప్రాంతాల చరిత్ర తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. శ్రీనివాస్, జానిబేగం, వలంటీర్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులతో చర్చలు జరపాలి



సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షలో పాల్గొని మద్దతు తెలుపుతున్న డీటీఎఫ్ నాయకులు

సూర్యాపేటటౌన్ : సమగ్ర శిక్షా ఉద్యోగులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. గురువారం సర్వ శిక్షా ఉద్యోగులు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు 17 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారితో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపకుండా వారి స్థానంలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలనే ఆలోచన సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జి.ఆనంద్ భాస్కర్, జిల్లా కార్యదర్శి తండు ప్రభాకర్, ఎండీ.సాహెబ్ అలీ, ఏ.రామకృష్ణ, ఆర్.సుధాకర్, నాయకపు పరమేష్, ఇరుగు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పథకాలు అందించేందుకు కృషి



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న పటేల్ రమేష్ రెడ్డి

భానుపురి : పేదలకు సంక్షేమ అందించేందుకు కృషి చేస్తామని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఆత్మకూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జనవరి నుంచి సూర్యాపేటలో కార్యకర్తలకు పూర్తి సమయం అందుబాటులో ఉంటానని తెలిపారు. అనేక సంవత్సరాల నుంచి ఏపూరులో పార్టీకి సేవ చేస్తున్న వారికి పార్టీలో పదవులు ఇస్తామని చెప్పారు. గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. గతంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఏపూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నప్పటికీ ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. కార్యక్రమంలో ముదిరెడ్డి రమణారెడ్డి, రామ్మూర్తి యాదవ్, షఫీ ఉల్లా పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి

పెన్‌పహాడ్: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు. తక్షణమే అర్హులందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలీ కార్మికులు రాజు, తేజ, మణి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐలో పలువురి చేరిక

చిలుకూరు : మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీపీఐలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చిలుకూరు ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ కస్తూరి సైదులు, ఉడుం నరసింహారావు, దుగ్గిబోయిన అంజయ్య ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో గ్రామాల్లో సీపీఐ సత్తాచూపాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డా నారాయణరావు, మండల కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కొండా కోటయ్య, దొడ్డా వెంకటయ్య, చేపూరి కొండలు, సాహెబ్ అలీ, చిలువేరు అంజనేయులు, ముక్కా లక్ష్మీనారాయణ, సిరారపు శ్రీను, బాలేబోయిన రాంబాబు, రవి, పూల వాసు, వడ్డేపల్లి కోటేష్, మండవ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం 11వ రోజు 11వ పాశురాన్ని అర్చకులు పఠించారు. అలాగే మహిళలు మంగళహారతులతో ప్రదర్శనగా వచ్చి గోదాదేవికి కుంకుమార్చన చేశారు. ఉదయం, రాత్రి వేళల్లో మహిళలు సంకీర్తనలు ఆలపించారు. సూర్యోదయానికి ముందే స్వామికి నివేదన జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పెద్ది శ్రీనివాస్, మీలా వెంకన్న, అనంతరాములు, పున్న హరిప్రసాద్, శిగ రవి, పెద్ది నారాయణ, లోడె నర్సయ్య, తాటికొండ జగన్నాథం, రాములు, గుడిపల్లి సులోచన, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

చివ్వెంల : మార్గశిర మాస స్వాతి నక్షత్రంను పురస్కరించుకుని గురువారం మండల పరిధిలోని ఉండ్రుగొండ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీమాన్ అరుట్ల రవికుమార చార్యులు, శ్రీమాన్ క్రిష్ణమాచార్యులు వేదమంత్రోచ్ఛరణతో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం భూదేవి, శ్రీదేవి సమేతంగా స్వామివారికి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం క్రిష్ణకుమార్, ఆకారపు మురళీ క్రిష్ణ, శ్రీనివాస్, శంకరాచారి, గోపాలకిషన్, మధుసూదన్ రావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని కొనుగోళ్లు.. ఆందోళనలో అన్నదాతలు



అర్వపల్లిలోని కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం

అర్వపల్లి : అర్వపల్లిలోని సన్నధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వాతావరణంలో మార్పులతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వర్షం భయంతో రైతులు రాశులపై పట్టాలు కప్పుకొని తడువకుండా జాగ్రత్త పడుతున్నారు. అయినా వర్షానికి అడుగు ధాన్యం తడుస్తూనే ఉంది. మిల్లు ట్యాగ్ లేక ధాన్యం కొనుగోళ్లలో ఆటంకం ఏర్పడింది. మంగళవారం సన్నధాన్యం లోడయ్యాక జనగామలోని మిల్లుకు సంబంధించి ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తయిందని ఆ మిల్లు యాజమాన్యం చెప్పారు. దీంతో లోడైన లారీ అర్వపల్లిలోనే మూడు రోజుల నుంచి నిలిచిపోయింది. ఈ సీజన్‌లో ఈ కేంద్రం ద్వారా 10,059 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇంకా కేంద్రంలో కొనుగోలు చేయాల్సిన ధాన్యం 2వేల క్వింటాళ్లకు పైగానే ఉంది. కొనుగోళ్లను వెంటనే పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు



తిరుమలగిరి : జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో..

తిరుమలగిరి : సీపీఐ శతాబ్ది ఉత్సవాలను తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 30వ తేదీన నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండీ ఫయాజ్, గ్రామ కార్యదర్శి కె.అశోక్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు జంపాల మల్లయ్య, సత్తయ్య, శ్రీను, కొమురెల్లి, శ్రీకాంత్, యాకన్న, కొమురయ్య, సోమన్న పాల్గొన్నారు.

సీపీఐది ఘనమైన పోరాటాల చరిత్ర

తుంగతుర్తి : ఘనమైన పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జిల్లా నాయకుడు గుగులోత్ రాజారామ్ అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశ స్వతంత్ర్యం కోసం, బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమి కొట్టేందుకు సీపీఐ ముందుండి పోరాడిందని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి, నిజాం నవాబు నుంచి ఎన్నో గ్రామాలకు విముక్తి కల్పించిందని అన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సీపీఐది అని తెలియజేశారు. సీపీఐ 100 వసంతాల ప్రారంభ సభను ఈ నెల 30న నల్లగొండలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్వాయి పున్నయ్య, కోట రామస్వామి, సతీష్, ఎల్లయ్య, నర్సయ్య, నజీర్, రమేష్, వెంకన్న, సురేష్, సత్యం, ఆంధ్రయ్య, శ్రీను, భిక్షం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సీపీఐ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల శాఖ కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఖాన్‌పూర్‌లో 1925 డిసెంబర్ 26న సీపీఐ ఆవిర్భవించిందని అన్నారు. పార్టీ ఏర్పడి నేటికి 100 సంవత్సరాలు పూర్తయినట్లు తెలిపారు. సామ్రాజ్యవాదానికి, భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పార్టీ పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల రవి, లక్ష్మణ్, లింగయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మునగాల : మండల కేంద్రంలోని వాసవీ క్లబ్ సభ్యుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వాసవీ క్లబ్ గ్రేటర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా అర్వపల్లి ప్రవీణ్, కార్యదర్శిగా కందిబండ సంతోష్, కోశాధికారిగా బ్రహ్మదేవర అఖిల్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ వంగవేటి వెంకటగురుమూర్తి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పెనుగొండ వెంకటదుర్గాప్రసాద్, మండల ఆర్యవైశ్య పెద్దలు వాసా శ్రీనివాసరావు, చక్కా కిశోర్, చిల్లంచర్ల యశ్వంత్, వివిధ హోదాలలో ఉన్న అధికారులు, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు.

బాక్సింగ్ డే వేడుకలు

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల క్రాస్ రోడ్డులో ఉన్న కవనెంట్ గ్రేస్ చర్చిలో క్రిస్మస్ అనంతరం జరిగే బాక్సింగ్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సంఘస్తులకు గిఫ్ట్ బాక్స్‌లు, ఇతర బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఇరుగు సంగీతసంసోన్, జేమ్స్, లూకా, పృథ్వీ, అజయ్, దేవదాస్, శ్రీను, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విలీన సభను జయప్రదం చేయాలి



నాగారం : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు




నూతనకల్‌లో..

నాగారం : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 28న జరిగే సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. 2013లో వివిధ కారణాలతో విడిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు తిరిగి విలీనం కాబోతుండటం శుభ పరిణామం అన్నారు. దేశంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలతో ప్రజలను అరిగోస పెడుతుందని తెలిపారు. సామ్రాజ్యవాద కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో దేశంలోని విప్లవ పార్టీలన్నీ కలవాలని, ప్రజలందరినీ సమీకృతం చేయాలని కోరారు. అందులో భాగంగా ఈ నెల 28న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీనం అవుతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, పార్టీల కార్యకర్తలు విలీన సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పీవైఎల్ జిల్లా నాయకులు కదారి సైదులు, వేముల గణేష్, నర్సింగ లింగయ్య, నాగరాజు, ఎలకంటి రమేష్, పరశురాములు, లక్ష్మయ్య, ఎస్‌కే రహీం, కొండ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 28న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు కోరారు. గురువారం మండల కేంద్రంలో విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విప్లవ పార్టీలు ఐక్యం కావడం వల్ల ప్రజా ఉద్యమాలు మరింత బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు ఉప్పుల మణికుమార్, మున్నా మహేష్, మహేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



అర్వపల్లి : ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన పంది చంద్రయ్య భార్య లలిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. నిరుపేద కుటుంబం కావడం, వారికి నలుగురు కుమార్తెలు ఉండటంతో గ్రామ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబానికి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పి. ఎర్రనర్సయ్య, పందిరి యుగేందర్, తోట నర్సయ్య, మిర్యాల వెంకన్న, అంకిరెడ్డి లింగయ్య, తొట్టె లింగయ్య, శ్రీను, వెంకన్న, ప్రభాకర్, కృష్ణ, శారద, సుధాకర్, రాజు, రామదాసు, వీరయ్య, హరీష్, రవి, వీరు, దుల్యా, శ్రీశైలం, సతీష్, కృష్ణ, లింగస్వామి, సందీప్, సైదులు, వీరేందర్, సుధాకర్, యాదగిరి, వెంకన్న, సైదులు, శ్రీను, రాములు, దేవయ్య, విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో పరామర్శ..

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి చంద్రయ్య ఇటీవల మృతి చెందారు. గురువారం చంద్రయ్య చిత్రపటానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కందుల దశరథరామారావు, చల్లా వేణుధర్‌రెడ్డి, ఎం. చింటు, గునగంటి వెంకటేష్, చల్లా కొండల్, రత్నం శేఖర్, ఇందుర్తి శేఖర్‌రెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

నాగారం : మామిడిపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త పేరాల మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా రేఖా ఫౌండేషన్ చైర్మన్ బోయలపల్లి రేఖ ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు గురువారం మృతురాలి కుటుంబానికి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రేకా ఫౌండేషన్ సభ్యులు పోరెళ్ల విప్లవ్‌కుమార్, పేరాల ఈశ్వర్, పేరాల ప్రవీణ్, పేరాల యాకయ్య పాల్గొన్నారు.

అనాథ వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

మునగాల : మునగాల మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో గురువారం కోదాడ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర బాధ్యుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడారు. వృద్ధులు చలికి ఇబ్బందులు పడుతుండడంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది తమ సంఘం ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, కార్యదర్శి మల్లేపల్లి వెంకటేశ్వరరావు, సభ్యులు జగన్మోహన్‌రావు, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, పందిరి రఘువరప్రసాద్, విద్యాసాగర్‌రావు, హరిబాబు, ఓరగంటి రవి, రామకృష్ణ, చల్లా గుర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధాశ్రమానికి బియ్యం అందజేత..

ఇందిర అనాథ వృద్ధాశ్రమానికి గురువారం సీనియర్ సంక్షేమ సంఘం కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో దాత కక్కిరేణి హరిబాబు సహకారంతో రెండు క్వింటాళ్ల బియ్యం అందజేసినట్లు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య తెలిపారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు

మునగాల : మునగాల మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామపంచాయతీ శివారులో గల శ్రీస్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవాన్ని గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, టీపీసీసీ కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవేటి రామారావు మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీ సభ్యులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ ధర్మకర్తలు ఇనుగుర్తి వీరాచారి, కొండా గోపయ్య, వట్టే సైదులు, గోవింద్ రామారావు, కొర్రా తులసి, గుడిపాటి వెంకటరమణ, ఆలయ పూజారి కందాళ శ్రీనివాసాచార్యులు, కాంగ్రెస్ మండల నాయకులు కాలే సామియేలు, కాసర్ల శ్రీనివాస్, దేవనేని రవికుమార్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, దేవాదాయ శాఖ మిర్యాలగూడ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, ఈఓ చిట్టిప్రోలు సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు 'ఉపాధి'పై ప్రజావేదిక

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 1నుంచి ఈ ఏడాది మార్చి 31వరకు మండల వ్యాప్తంగా చేసిన ఉపాధి పనులపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారులు, గ్రామాలకు చెందిన ప్రతినిధులు, ఉపాధి కూలీలు హాజరు కావాలని కోరారు.